# ది క్రైమ్ మిర్రర్®

15 ANNIVERSARY

Voice of Anti Corruption

హైదరాబాద్
22-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 20

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెట్టుబడులకు సీఎం రేవంత్ పిలుపు

జపాన్‌లోని ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం పర్యటన

జపాన్ కంపెనీలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన సీఎం

ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు

ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్ జోన్, మూసీ అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టుల ప్రస్తావన

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు



## రాజ్‌కసిరెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** ఏపీ లిక్కర్ స్కామ్ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్ కేసిరెడ్డిని అరెస్ట్ చేశారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కేసిరెడ్డిని

2లో

## చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్

భారీగా పెరిగిన బంగారం ధరలు

లక్ష మార్క్‌ను దాటిన తులం ధర





## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూత

వాటికన్‌లోని తన నివాసంలో సోమవారం ఉదయం తుదిశ్వాస

గత కొంతకాలంగా శ్వాసకోశ, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న పోప్

మృతిని అధికారికంగా ధ్రువీకరించిన వాటికన్ వర్గాలు

మరణానికి కొన్ని గంటల ముందు ఈస్టర్ సందేశం ఇచ్చిన పోప్



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు.

2లో

## మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి

మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు



2లో



## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

12 గంటలకు విడుదల చేయనున్న భట్టి

## పసుపుబోర్డు ఘనత మాదే

3లో

బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం

కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా

ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది

నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రిఉత్తమ్

పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల

నిజామాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు.



2లో

## కోరి తెచ్చుకున్న తెలంగాణలో కొందరికే ఉద్యోగాలు: భట్టి

మెగా జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. చిత్రంలో ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీజ

యువతకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వెల్లడి

**ఖమ్మం,ఏ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు.

## మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు

ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు

సభికులకు అల్పాహారం, తాగునీరు, మజ్జిగ

29వ తేదీ నాటికి మొత్తం ఏర్పాట్లు పూర్తి

మే 2న అమరావతికి ప్రధాని శంకుస్థాపన

ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష



2లో



## వాణిజ్య చర్చలు భేష్

ఉభయులకు లాభదాయకంగా ఒప్పందం కుదుర్చుకుంటాం

ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

4 రోజుల భారత పర్యటనకు కుటుంబంతో వచ్చిన వాన్స్

ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడి తొలి అధికారిక పర్యటన

భారతీయ వస్త్రధారణలో వాన్స్-ఉష పిల్లలు

తొలిరోజు ఢిల్లీలో మోదీతో భేటీ, విందు ఇచ్చిన ప్రధాని

2లో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఇరు దేశాలకు లాభదాయకంగా ఉండే వాణిజ్య ఒప్పందం దిశగా భారత్, అమెరికా అధికారుల మధ్య జరుగుతున్న చర్చలు చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు స్వాగతించారు. సోమవారం వారిద్దరూ ప్రధాని నివాసంలో ఇరు దేశాల అధికారులతో కలిసి రక్షణ,




## కోరి తెచ్చుకున్న తెలంగాణలో కొందరికే ఉద్యోగాలు: భట్టి

కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మాట్లాడుతూ… 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటు-ంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు- రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటు-ంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలని అన్నారు.

# మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందు కుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఇప్పటికే టెండర్లు పిలిచామని, మమూడేళ్లలో పనులు పూర్తి చేసేలా శరవేగంగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు- పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు. గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

# వాణిజ్య చర్చలు భేష్

ఇంధనం, వ్యూహాత్మక సాంకేతిక పరిజ్ఞానంలో మరింత సహకారం గురించి విస్తృతంగా చర్చలు జరిపారు. చర్చల అనంతరం మోదీ వాన్స్ కుటుంబానికి విందు ఇచ్చారు. తెలుగింటి అల్లుడైన జేడీ వాన్స్ తన భార్య ఉషా చిలుకూరి, ముగ్గురు పిల్లలతో విందుకు హాజరయ్యారు. చర్చల సందర్భంగా మోదీ అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ ఈ ఏడాదే ట్రంప్ భారతదేశ పర్యటనకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ, వాన్స్ అనేక జాతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యను ఇరు దేశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని మోదీ, వాన్స్‌లు వ్యక్తం చేశారు. ట్రంప్ తలపెట్టిన మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ లాంటిదే తాను తలపెట్టిన వికసిత భారత్ అని మోదీ గుర్తు చేశారు. తన కుటుంబం పట్ల మోదీ కనబరచిన ఆదరాభిమానాలకు వాన్స్ సంతోషం వ్యక్తం చేశారు. భారత ప్రజలతో స్నేహం, సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇరు దేశాలకూ లాభదాయకంగా ఉండే సహకారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు. వాన్స్ తన కుటుంబం, అధికారులతో కలిసి ఎయిర్‌ఫోర్స్ 2 విమానంలో ఉదయం 9.50 గంటలకు ఢిల్లీలో దిగారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వారికి స్వాగతం పలికారు. ఆయనతోపాటే వచ్చిన కుమారులు ఎవాన్(8), వివేక్(5), కుమార్తె మిరాబెల్(4) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అబ్బాయిలు కుర్తా పైజామా వేసుకోగా, కుమార్తె నీలాకుపచ్చ అనార్కలీ డ్రెస్‌లో మెరిసింది. రాగానే వాన్స్ కుటుంబం యమున ఒడ్డున ఉన్న అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించింది. ఆలయం తన పిల్లలకు బాగా నచ్చిందని వాన్స్ చెప్పారు. వాన్స్ కుటుంబం జన్‌పథ్ లోని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రియల్ ఎంపోరియంను సందర్శించారు. కాగితం గుజ్జు బొమ్మలు, తేనె, టీ పొడులు కొన్నారు.వాన్స్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరు దేశాల అధికారులు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఉండాల్సిన అంశాలపై చర్చించారు. వాన్స్ కుటుంబం సాయంత్రం రాగానే మోదీ తన ఇంటిని, తోటను పిల్లలకు తిప్పి చూపించారు.

## రాజ్‌కసిరెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎయిర్ పోర్టు దగ్గర కాపు కాసిన సిట్ అదుపులోకి తీసుకుంది. దుబాయ్ నుంచి హైదరాబాద్ కు వచ్చిన రాజ్ కేసిరెడ్డి. మూడు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరుకాలేదు. రేపు విచారణకు వస్తానంటూ ఈ మధ్యాహ్నం ఆడియో విడుదల చేశారు. రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ పై విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది హైకోర్టు. ఇప్పటికే రాజ్ కేసిరెడ్డిపై లుక్ అవుట్ నోటీ-సులు జారీ చేసిన సీఐడీ.. ఇమ్మిగ్రేషన్ సమయంలో ఏపీ పోలిసులకు సమాచారం.. రాత్రికి విజయవాడకి రాజ్ కేసిరెడ్డి ని తీసుకువచ్చే అవకాశం ఉంది. రాజ్ కేసిరెడ్డిని అదుపులోకి తీసుకున్న విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు. మంగళవారం సిట్ ఎదుట విచారణకు హాజరు అవుతాననిసోమవారంఆడియో విడుదల చేసిన రాజ్ కేసిరెడ్డి.. ఇప్పటి వరకు నాలుగు సార్లు సిట్ రాజ్ కేసిరెడ్డికి నోటీసులు ఇచ్చినా విచారణకు గైర్హాజరు.. హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వచ్చే వారానికి వాయిదా వేయటంతో విచారణకు వస్తున్నట్టు తెలిసిన రాజ్ కేసిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.

## చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్



17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

### 12 గంటలకు విడుదల చేయనున్న భట్టి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ ప్రక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.-గగ.గు. లేదా సఃషె.-గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ -టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు-.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

### మజ్లిస్ కోసమే పోటీకి

## బీఆర్ఎస్ దూరం

### ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి

### మీడియా సమావేశంల కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు.

# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెట్టుబడులకు సీఎం రేవంత్ పిలుపు

తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు- ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ-, బయో -టె-క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు- ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ-'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు- ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు- వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు- నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ- ఏర్పాటు- చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ- రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

# కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

## ఉట్నూరు కేసు కొట్టివేత

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కం÷-లపైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీ-ఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

--------

## హెలికాప్టర్ గాలికి కూలిన రైతు సభ టెంట్లు

నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్): నిజామాబాద్‌లో సోమవారం రైతు మహోత్సవ సభ సందర్భంగా గందరోళం చెలరేగింది. సభ ప్రాంగణం పక్కనే హెలికాప్టర్ ల్యాండింగ్ కావడంతో హెలికాప్టర్ గాలికి టెంట్లు కూలాయి. గాలి దుమారంతో స్వాగత తోరణం కూలింది. హెలికాప్టర్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ ఉన్నారు. హెలికాప్టర్ గాలికి సభా ప్రాంగణం నుంచి రైతులు పరుగులు పెట్టారు. సభలో స్వల్ప తొక్కిసలాట జరిగింది. గాలి, దుమ్ము ఒకేసారి రావడంతో సభలో కొంతసేపు అలజడి నెలకొంది.

## అంబేడ్కర్ అందరివాడు...

### కొందరికే పరిమితం చేయడం తగదు

### కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



కరీంనగర్, (క్రైమ్ మిర్రర్): అంబేద్కర్ అందరివాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్‌లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

## మూడ్రోజులు మద్యం షాపుల మూసివేత

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): నగరంలోని మందుబాబులకు ఇది షాకింగ్ న్యూస్. ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకూ మద్యం అమ్మకాలు బంద్‌అయ్యాయి. వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు-, క్లబ్‌లు మూసి వేయాలని పోలీసులు అదేశాలు జారీ చేశారు. తిరిగి బుధవారం సాయంత్రం నుంచి ప్రారంభం కానున్న మద్యం అమ్మకాలు.. శుక్రవారం ఆగిపోనున్నాయి. శుక్రవారం ఎన్నికల కౌంటింగ్ కారణం మళ్లీ అన్ని మద్యం షాపులు బంద్ అవుతాయి.


# పసుపుబోర్డు ఘనత మాదే



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు- కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ-లతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు-కునేలా పాలన అందిస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో సీల్టు తీసి సాగునీరు పెరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌లో దారుణం

## భర్తను కరెంట్ షాక్‌తో చంపిన భార్య



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. భర్తతో విసిగిపోయిన భార్య కరెంట్ షాక్ ఇచ్చి చంపేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని పూడ్చి పెట్టింది. నేరం నుంచి తప్పించు కునేందుకు ప్లాన్ చేసింది. కానీ, బంధువులు అనుమానంతో వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు బండారం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్ బీకి చెందిన సాయిలు, కవిత దంపతులు. గత 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భార్యకు, భర్తకు ఇద్దరికీ వివాహేతర సంబంధాలు ఉన్నాయి. కొన్నాళ్లుగా విడిగా ఉంటున్నారు. అయితే, తరచుగా భార్య ఉంటున్న ఇంటికి వచ్చి సాయిలు వేధింపులకు పాల్పడే వాడని సమాచారం. దీంతో విసిగిపోయిన కవిత భర్తను లేకుండా చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకు చెల్లెలు, చెల్లెలి భర్త సాయం తీసుకుంది. ముగ్గురూ కలిసి ప్లాన్ చేసి సాయిలును కరెంట్ షాక్ తో చంపేశారు. ఆపై గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి కవిత సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి అడిగిన వారికి పనికి వెళ్లి తిరిగిరాలేదని చెప్పింది. అయితే, కవిత తీరు అనుమానాస్పదంగా ఉండడంతో సాయిలు బంధువులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు.. కవితను ప్రశ్నించగా నేరం అంగీకరించింది. పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# రెవెన్యూ అధికారులపై పొంగులేటి ఆగ్రహం


## చట్టాలపై అవగాహన లేకపోవడంపై మండిపాటు



నల్గొండ, (క్రైమ్ మిర్రర్): రెవెన్యూ అధికారుల తీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నల్గొండ జిల్లా చందంపేటలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు ఫిర్యాదుతో ఆర్డీవో రమాణారెడ్డి, తహసీల్దార్‌లను మంత్రి ప్రశ్నలు అడగగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో రెవెన్యూ డివిజన్‌పై ఏమాత్రం అవగాహన లేకుండా ఎలా ఉన్నారని ఆర్డీవోపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఇకపోతే అంతకుముందు ఇబ్రహింపట్నంలో జరిగిన సదస్సులో మంత్రిపాల్గొన్నారు. రైతుల సమస్యకు భూభారతి తీసుకుని వచ్చామని అన్నారు. ధరణితో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటికి ఇందులో చెక్ పెట్టామని అన్నారు.

# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

- కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
- ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి




ఖమ్మం,(క్రైమ్ మిర్రర్): తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు.1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్ప ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు-పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## ఎడిటోరియల్



# హార్వర్డ్ ప్రతిఘటనా స్వరం!

అంతటా ఒక అనిశ్చితి, దాన్ని మించిన సందిగ్ధత అలముకున్నవేళ నిశ్చయంగా, నిర్భయంగా వినబడిన గొంతు ఇప్పుడు అమెరికాలో సర్వత్రా ప్రతిధ్వనిస్తోంది. ఆ గొంతు ప్రపంచంలోనే అత్యుత్తమశ్రేణి విద్యాసంస్థల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయానిది. ఆ విశ్వవిద్యాలయం ఇంతవరకూ లక్షలాది విద్యార్థులకు పాఠం చెప్పివుండొచ్చు. కానీ తనతో ఏకీభవించనివారిని ససేమిరా సహించని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వంటి నేతకు పాఠం నేర్పాలని చూస్తే భారీ మూల్యం చెల్లించాల్సివుంటుంది. అది తెలిసి కూడా హార్వర్డ్ దృఢంగా నిలబడటం ఈ కాలంలో అతి పెద్ద వార్త. పాలస్తీనా అనుకూల ఉద్యమకారుల్ని పట్టించి ఇవ్వాలనీ... వైవిధ్యత, సమానత, సమ్మిళిత (డీఈఐ) విధానాల ద్వారా 'అందరికీ అవకాశాలిచ్చే' పేరిట ప్రతిభపై వివక్ష ప్రదర్శిస్తున్న వైఖరి విడనాడాలనీ ట్రంప్ కొంతకాలంగా హెచ్చరిస్తున్నారు. ఒప్పుకోకుంటే నిధులు ఆపేస్తామని హుకుం జారీచేశారు. దేశంలోని 60 ప్రధాన విశ్వవిద్యాలయాల్లో చాలా భాగం ఆయన ఆదేశాలకు తలొంచాయి. కానీ హార్వర్డ్ నిర్భయంగా నిలబడింది.

'మా వ్యవహారాల్లో మీకేం పన'ని ఎదురు ప్రశ్నించింది. వర్త మాన పరిస్థితుల్లో ఈ చర్య చిన్నదేం కాదు. మొన్న జనవరిలో అధికార పగ్గాలు చేపట్టింది మొదలు ట్రంప్ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కోర్టులనే ధిక్కరిస్తున్నారు. అక్రమ వలసదారుగా పౌర బడి, ఒక పౌరుడిని ఎల్‌సాల్వెడార్ జైలుకు పంపిన వ్యవహారమే ఇందుకు ఉదాహరణ. పౌరబడ్డా మని ఒప్పుకుంటూనే అతన్ని వెనక్కితేలేమని కోర్టులో ప్రభుత్వం మొండికేసింది. ఆరు నూరైనా తేవాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించగా మౌనమే జవాబైంది. మర్నాడు అమెరికా సందర్శించిన ఎల్‌సాల్వెడార్ అధ్యక్షుడు 'అతన్ని అప్పగించేది లేద'ంటూ సాక్షాత్తూ వైట్‌హౌస్‌లో ప్రకటించారు.

విశ్వవిద్యాలయాలు కళాశాలల కన్నా భిన్నమైనవి. అవి ప్రశ్నించడాన్ని ప్రోత్సహిస్తాయి. కొత్త ఆలోచనల్ని స్వాగతిస్తాయి. భిన్న ధోరణులపై పరిశోధనకు అవకాశమిస్తాయి. అందుకే అవి జ్ఞానకేంద్రాలు. ఎంతమందికి పట్టాలు పంపిణీ చేశామన్నది కాక, ఎటువంటి విశిష్ట వ్యక్తులను సమాజానికి అందించగలిగామన్నది లెక్కేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికా సర్కారు విశ్వ విద్యాలయ పరిశోధనలకూ, సృజనాత్మక ఆవిష్కరణలకూ భారీయెత్తున ఖర్చుచేసింది.

ఫలితంగా అపారసంఖ్యలో ఆవిష్కరణలు సాధ్యమయ్యాయి. అనేక కొత్త ఉపకరణాలు అందుబాటులో కొచ్చాయి. చికిత్సకు లొంగని ఎన్నో వ్యాధులు చిత్తగించాయి. ఆయుఃప్రమాణం పెరిగింది. కంప్యూ టర్లు మొదలుకొని రోబోటిక్స్, కృత్రిమ మేధ వరకూ అన్నిటికన్నీ కేవలం ఈ పరిశోధనల పర్యవసానమే. లైబ్రరీలు, లేబొరేటరీలు దాటుకుని పరిశ్రమల్లో పురుడు పోసుకున్న ఉత్పత్తులు ఎన్నెన్నో! వాటివల్ల అసంఖ్యాకంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి.

పర్యవసానంగా ఇదంతా సమాజ ఆధునికతకు తోడ్పడింది. గత నెలలో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ ఆరోగ్య సంస్థ (ఎన్ఐహెచ్) నిరుడు పరిశోధనలకు వ్యయం చేసిన 3,690 కోట్ల డాలర్ల సొమ్ము 9,450 కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడింది. సరుకుల తయారీ, పంపిణీ, వినియోగం, ఇతర అనుబంధ సర్వీసులు ఈ కార్యకలాపాల్లో భాగం. 4,08,000 ఉద్యోగాల కల్పన సాధ్యమైంది.

కానీ ట్రంప్ సర్కారు దీన్ని అంగీకరించటం లేదు. అవి ఏం చేయాలో, చేయకూడదో నిర్దేశిస్తున్నారు. సాష్టాంగపడమంటున్నారు. అందుకు సిద్ధపడినా కనికరించటంలేదు. పేరుప్రఖ్యాతులున్న కొలంబియా విశ్వవిద్యాలయ దుఃస్థితే అందుకు ఉదాహరణ. ఆ క్యాంపస్‌లో కొంతకాలం క్రితం జరిగిన పాలస్తీనా అనుకూల ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను గుర్తించి, వారి అరెస్టుకు సహకరించాలనటంతో మొదలుపెట్టి ప్రభుత్వం అనేక డిమాండ్లు పెట్టింది.

మూడు డజన్లమంది 'ప్రత్యేక అధికారుల'ను తక్షణం నియమించడం అందులో ఒకటి. ఆ ప్రత్యేకాధికారులకు పాలస్తీనా అను కూల విద్యార్థులను గుర్తించి అవసరమైనప్పుడు అరెస్టుచేసే అధికారాలున్నాయి. విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ అధ్యయనాల విభాగాన్ని పర్యవేక్షించే అధిపతిని నియమించాలన్న ప్రభుత్వ తాఖీ దును సైతం ఆమోదించింది. ఆ విభాగం సిలబస్‌ను నిశితంగా పరిశీలించి మార్పులు చేర్పులూ సూచిస్తుంది. చేసినా ఆ విశ్వవిద్యాలయానికి విడుదల చేయాల్సిన 40 కోట్ల డాలర్ల నిధులనూ నిలిపివేసింది. విశ్వవిద్యాలయ తాత్కాలిక అధ్యక్షురాలు కత్రినా ఆర్మ్‌స్ట్రాంగ్ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. తాను తీసుకుంటున్న చర్యలను నిరసించిన విశ్వ విద్యాలయ ఆచార్యులకు ఇవి చిన్న చిన్న సర్దుబాట్లు మాత్రమేనని కత్రినా వివరించారు. అయినా నిధుల విడుదల జాడ లేకపోవటంతో కొలంబియా యాజమాన్యం ఆమెకు ఉద్వాసన పలికింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం సంగతికే వస్తే, తిరుగుబాటుకు తక్షణ మూల్యం 220 కోట్ల డాలర్ల గ్రాంటు, 6 కోట్ల డాలర్ల కాంట్రాక్టులు నిలిచిపోవటం. ఇవిగాక పన్ను మినహాయింపులు కూడా ఆపేస్తామని సర్కారు బెదిరిస్తోంది.

# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవలం రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷-ందుకు ఆమె యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ-వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు.



కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

(ఆధ్యాత్మిక చింతన)

## కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి!

కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

# ఇకనైనా అరాచకం ఆగేనా!

రాచరికాల్లో అధికారానికీ, దర్పానికీ, దానిద్వారా లభించే న్యాయానికీ రాజదండం చిహ్నం. ఈమధ్యకాలంలో బుల్‌డోజర్ అలాంటి పాత్ర పోషిస్తున్న వైనం కనబడుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలన మొదలయ్యాక బుల్‌డోజర్ అర్థం, దాని పరమార్థం మారిపోయాయి. ఆ రాష్ట్రాన్ని చూసి మరికొన్ని రాష్ట్రాలు వాతలు పెట్టుకోవటం కూడా మొదలైంది.

ఈ నేపథ్యంలో 2021 మార్చిలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అమానవీయంగా, చట్టవిరుద్ధంగా ఆవాసాలను కూల్చేసిన అధికారగణంపై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయటంతోపాటు, ఇళ్లు కోల్పోయిన ఆరుగురు పిటిషనర్లకూ ఆరువారాల్లో రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అంతేకాదు... ఈ ఉదంతం తమ అంతరాత్మను తీవ్రంగా కలవరపరిచిందని ధర్మాసనం తెలియజేసింది. అధికారమంటే ఇష్టానుసారం ఏదైనా చేయడానికి దొరికిన లైసెన్స్‌గా భావించే సంస్కృతి దేశంలో ముదిరిపోయింది. ఒక్క యూపీలోనేకాదు... మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ వగైరాల్లో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్న తీరు గమనిస్తే ఇదో అంటువ్యాధిగా మారిందన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదైనా కేసులో నిందితులుగా ఉన్నా లేదా శిక్షపడినా... అధికార పక్షానికి అనుకూలంగా లేకపోయినా అలాంటివారి ఇళ్లూ, దుకాణాలూ కూల్చేయడానికి బుల్‌డోజర్‌లు అత్యుత్సాహంతో ఉరుకుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. నిర్మాణ నిబంధనల్ని తీవ్రంగా ఉల్లంఘించారని తేలినా, ప్రభుత్వ భూమినో, మరొకరి భూమినో దురా క్రమించి కట్టారని తేలినా అలాంటివాటిని కూల్చేయటాన్ని ఎవరూ తప్పుబట్టరు. కానీ అందుకొక విధానం ఉండాలి. చట్ట నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి. తప్పు చేశారని ఆరోపణ లొచ్చినవారికి తగిన నోటీసులిచ్చి వారి సంజాయిషీ కోరాలి. సంతృప్తి చెందనట్టయితే ఆక్రమణ దారులకు హేతుబద్ధమైన వ్యవధినిచ్చి కూల్చివేత ప్రక్రియ ప్రారంభించాలి. ఇప్పుడు సుప్రీంకోర్టు విచారిస్తున్న కేసు సంగతే తీసుకుంటే 2021 మార్చి 1న మొదటిసారి అక్కడ నివాసముంటున్నవారికి నోటీసులు వచ్చాయి. వారికి అంతకు దాదాపు మూణ్ణెల్ల ముందే... అంటే జనవరి 8న నోటీసులిచ్చినట్టు, అందులో ఆ నెల 27లోగా ఎవరికివారు సొంత ఖర్చులతో ఇళ్లు కూల్చేయాలని ఆదేశించినట్టు ఉంది. దానికి స్పందన రాకపోవటంతో తాజాగా నోటీసులు జారీచేశామని అందులో పేర్కొన్నారు. మరో ఆరు రోజుల్లో బుల్‌డోజర్‌లతో వచ్చి ఇళ్లు కూల్చేశారు. తొలుత నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వటానికి చేసిన ప్రయత్నం విఫలం కావటంతో ఇళ్ల దగ్గర అతికించామన్న ప్రభుత్వ వాదనను న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన బెంచ్ విశ్వసించలేదు. పిటిషనర్లకు సహేతుకమైన వ్యవధినిచ్చిన దాఖలా కనబడటం లేదని, ఇది పౌరులకు రాజ్యాంగంలోని 21వ అధికరణ ద్వారా సమకూరిన ఆవాస హక్కును ఉల్లంఘించటమేనని తేల్చిచెప్పింది. ఈ తీర్పు అనేకవిధాల ఎన్నదగినది. పిటిషనర్లకు ఆ స్థలంపై చట్టబద్ధమైన హక్కుందా లేదా అన్న అంశంలోకి ధర్మాసనం పోలేదు. దానిపై వారు విడిగా న్యాయస్థానాల్లో తేల్చుకోవాల్సిందే! 2023 ఏప్రిల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన రాజకీయ నాయకుడు, పలు కేసుల్లో నింది తుడైన అతీఖ్ అహ్మద్ అక్రమంగా ఆక్రమించుకున్న భూమిలో ఈ ఇళ్లున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎన్నడో 1906లో అప్పటి అలహాబాద్ జిల్లా కలెక్టర్ షకీర్ అహ్మద్ అనే వ్యక్తికి 30 ఏళ్లకు లీజుకిచ్చి మరో రెండు దఫాలు పొడిగించుకునే వీలు కల్పించారని రికార్డులు చెబు తున్నాయి.

# ఈ రోడ్డులో రద్దీ ఎక్కువే, గుంతలు ఎక్కువే

## రోడ్డు పక్కనే పలు ప్రభుత్వ సంస్థలు అయినా నిర్లక్ష్యమే

## గుంతల రోడ్డుతో ప్రమాదాలు పట్టింపులేని అధికారులు

## మౌలిక వసతులపై పాలకులు చెబుతున్న మాటలు ఆచరణలో కనిపించడం లేదు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామంటూ సమావేశాల్లో పాలకులు చెబుతున్న ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు ఆవేదనలను వెలిబుచ్చుచున్నారు. బాలాపూర్ మండల పరిధిలోని బాలాపూర్ చౌరస్తా నుండి బడంగ్పేట్, నాదర్గుల్, ఆదిభట్లకు వెళ్లే ప్రధాన రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో రోడ్డు అధ్వానంగా తయారయ్యాయి దీంతో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలతో వాహనదారులు అవస్థలు పడడమే కాకుండా వాహనాలు వెళుతుంటే దుమ్ము ధూళి పైకి లేచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా, ప్రమాదాలకు గురవుతున్నారు, ప్రస్తుతం రోడ్లను అభివృద్ధి చేయకపోతే రాబోయే వర్షాకాలంలో ఈ రోడ్లు అత్యంత ప్రమాదకరంగా మారే పరిస్థితులు ఉంటాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, ఆదిభట్ల మున్సిపల్ కార్పొరేషన్ లో అదే స్థాయిలో భారీ పరిశ్రమలు ఏర్పాటు కావడం జరిగింది. ఈ పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులు ఉప్పల్, ఎల్బీనగర్, మీర్పేట్, బడంగ్పేట్, నాదర్గుల్ ప్రాంతాలలో నివాసం ఉంటూ ప్రయాణం సాగిస్తున్నారు. దీంతోపాటు ఈ ప్రాంతాల్లో పలు ఇంజనీరింగ్ కాలేజీలు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థల నిర్వహణతో విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రయాణాలతో ఈ ప్రాంతం నిత్యం రద్దీగా మారిపోయింది. పెరుగుతున్న



రద్దీకి అనుగుణంగా రోడ్ల అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో రోడ్లపై ఏర్పడ్డ గుంతలతో ప్రయాణికులు భయం భయంగా ప్రయాణం సాగించాల్సివస్తుంది మరి ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రాణాలను అర చేతిలో పట్టుకొని ప్రయాణికులు ప్రయాణం సాగించాల్సివస్తుంది. రోడ్లపై ఏర్పడ్డ భారీ గుంతలలో రాలు, చెట్ల కొమ్మలు వేసి చేతులు దులిపేసుకుంటున్నారని ఇటువంటి పనులతో రాత్రిపూట ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదానికి గురైతే వారి కుటుంబ పరిస్థితి ఏమిటని



కనీసం రోడ్డుపై ఏర్పడ్డ గుంతలనైనా పూడిస్తే బాగుంటుంది ప్రజలు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు

# సాహిత్యాన్ని ప్రజల మధ్యకు చేర్చిన కవియాత్ర

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** వికాస వేదిక సాహిత్య సంస్థ మై స్కూల్ కవియాత్ర సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీష్టాత్మకంగా ఈ నెల 20 న ఆదివారం ఖమ్మం ఖిల్లా నుండి నేలకొండపల్లి బౌద్దరామం వరకు సాగే యాత్రను ప్రముఖ కవి డాక్టర్ గిరిసింహరావు పచ్చజేండా ఊపి లాంచానంగా ప్రారంభిస్తూ మండు టెండలో ఈ యాత్రచేయడం కవుల సంకల్పంకు నిదర్శనం అన్నారు. ఏ సంకల్పం తో ఈ పని తలపెట్టినారో అది సఫలీకృతము కావాలని పేర్కొన్నారు.కవి యాత్ర జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కారం శంకర్ బి వెంకట్ లు తమ సంస్థ ఈ సమాజం లో శాంతి ప్రేమ జ్ఞానం పంచుతూ ప్రజలు సుఖ సంతోషలతో పరిదడల్లానని కవులు భాద్యత గా తీసుకొని సాహిత్యం ప్రజల మధ్య ఉండాలని కోరుకొంటూ ఇప్పటి వరకు అనేక చోట్ల నిర్వహించడం జరిగిందని తెలిపారు.వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు సాధనాల వేంకట స్వామి నాయుడు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యంలో నూతన వరవడి సృష్టిస్తూ అనేక సాహిత్య కార్యక్రమాలు వర్ధమాన యువ కవులను చేరదీసి వారికి వేదిక కల్పిస్తూ సుదూర ప్రాంతాల పరిచయాలు స్నేహ పూర్వక నడవడిక సాహిత్యం పై అవగాహన కల్పించి చైతన్యం ప్రజాపధం ప్రజాహితం కోరుకుంటూ నిర్విరామ కృషి చేస్తూ సమాజం లోని రుగ్మతలు రూపుమాపి మనిషి మనిషి మహోన్నతంగా ఉండాలని గాడితప్పుతున్న యువతరానికి దిశ నిర్దేశం చేసే కవిత్వాన్ని సృజన చేస్తూ ఉందని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చడతామనిఅన్నారు.ఈ యాత్ర



ఖమ్మం మయూరి సెంటర్ నయ బజారు వరంగల్ క్రాస్ రోడ్స్ ముదిగొండ గోకినేపల్లి గువ్వలగూడెం లో భోజన విరామం అనంతరం నేలకొండపల్లి లో ఏడిషనల్ డిజిపి నటులు కవి రాందాస్ తేజ ముఖ్యతిది గా పాలుపంచుకొంటూ సందేశత్మాక కవియాత్రకు కొనియాడినారు.భక్త రామాదాసు విగ్రహానికి పూలమాలతో నివాళి అరిపించడం యాత్ర లో ప్రతి సెంటర్ లో అతిధులచే సందేశం కవులచే కవితాగానం జరిగింది.ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంత ప్రముఖ కవులు చలపాక ప్రకాష్ ఎస్ యం సుభాని జన శ్రీ జనార్ధన్ ఇంకా బుక్కా సత్యనారాయణ ఆంగోతు జయవాసు రాజేష్ రాజేందర్ నల్ల కృష్ణ వీరభద్రం జహీరుద్దీన్ గుమ్మడి పుల్లయ్య శైలజా శ్రీనివాస్ సంధ్య చిలకబత్తిన వీరబాబు కృష్ణారావు మద్దం రమణ మూర్తి పంజాల ఐలయ్య కట్టెకోల చిన్న నర్సయ్య గాజుల భారతి కొత్త శంకర్ రెడ్డి తులసి దాస్ లు కవిత్వం చదవగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత చలపాక ప్రకాష్ సామాజిక సేవకుడు లతీఫ్ గాయకులు శేఖర్ బాబు పున్నయ్య పురుషోత్తం ఇటీవల పురస్కారాలు అందుకున్న బుక్కా సత్యనారాయణ లను అభినందన సత్కారము అందించనైనది.యాత్ర ముగింపు సభలో వేంకట స్వామి నాయుడు రచన నీవే ప్రశ్న అయిన చోట డా దూత రామ కోటేశ్వరరావు రచన పాలేరు నుండి పర్ణశాల వరకు హైదరాబాద్ కు చెందిన జన్ను లక్ష్మి రచన నువ్వూ నేను ఓ ప్రపంచం కొంపెల్లి రామయ్య – నా గమనం హైదరాబాద్ కు చెందిన విజయరామ రాజు చైతన్య పతాకం పాటల సిడిలను ఆవిష్కరించడం పాలుగోన్న కవులందరిని ఘనంగా సత్కరించారు.

# స్వరాష్ట్రాన్ని సాధించిన జెండా..సగర్వంగా నిలిపిన జెండా..గులాబీ జెండా

**ఏప్రిల్ 27న చలో వరంగల్**

**లక్షలాదిగా తరలివెళదాం..బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం.**



గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో బిఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు మండల అధ్యక్షులు ఎండిల్ ఖలీల్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద భిక్షమయ్య గౌడ్ పాల్గొన్నారు గొంగడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరము గడుస్తున్న చెప్పుకోవడానికి ఏం చేసిందో ఏ పథకాలు పూర్తి చేసిందో ఏ ప్రాజెక్టు కట్టారు ఏ పథకం పూర్తిస్థాయిలో అమలు చేశారో చెప్పాలన్నారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 27న వరంగల్ లో నిర్వహించే సభకు సమయానికి చేరుకొని గుండాల మండలం గ్యాలరీలో ముందు వరుసలో ఉండాలన్నారు బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సులు పెట్టాం అంటున్నారు ఆర్డినర్ బస్సులను సూపర్ డీలక్స్ గా మార్చి పల్లె వెలుగు బస్సులు తగ్గించారు ఉచిత బస్సులంటూ ఎక్కితే మహిళలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నాం అంటూ ఊరుకో ఒక ఇంట సహపంక్తి భోజనాలు చేస్తున్నారు కాలయాపన చేస్తున్నారు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి వారి ఇంటిలో భోజనాలు చేసి రావాలన్నారు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సాగునీరు వదిలినాము అని చెప్పుకుంటున్నారు అది ఏ ప్రభుత్వంలో హయాంలో అయిందో గుర్తు చేసుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు గందరగోళంలో అనేక ఇబ్బందులతో ఉన్నారు మళ్లీ అధికారంలోకి రాబోయే ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ వస్తుందన్నారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు మాజీ జెడ్పిటిసిలు మందాడి రామకృష్ణారెడ్డి కోలుకొండ రాములు మాజీ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి వంగాల మల్లేష్ మాజీ సర్పంచ్ బబ్బురి సుధాకర్ గౌడ్ రైతు నాయకులు మద్రి చెన్నారెడ్డి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి మహిళా నాయకురాలు అండెం అనిత వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ ఉపసర్పంచ్లు వార్డ్ నెంబర్లు నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



# క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

వాజేడు, ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోగల జిల్లా పరిషత్, మండల పరిషత్, కెజిబివీ, గురుకుల, ఆశ్రమ, మండలంలోని అన్ని పాఠశాలలకు వివిధ క్రీడలకు సంబంధించిన క్రీడ సామాగ్రి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆట, పాటలు కూడా ముఖ్యమని, ప్రభుత్వం పిల్లల శారీరక అభివృద్ధి కొరకు ప్రతి పాఠశాలకు క్రీడ సామాగ్రిని కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేసిందని, ఆ నిధులతో మండలంలోని ప్రతి పాఠశాలకు కావలసిన నాణ్యమైన క్రీడా సామాగ్రిని తెప్పించి పంపిణీ చేయడం జరిగిందని, ఈ క్రీడా సామాగ్రిని ఉపాధ్యాయులు సక్రమంగా ఉపయోగించి విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని పాఠశాలలకు, మండలానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బోదెబొయిన శ్రీనివాస్, దేవదానం, భావ్ సింగ్, ఇమ్రాన్, మనోజ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలలైనా సబ్జెక్టు లేదు...

## వేదికపైనే ఆర్డీఓ పై మంత్రి ఆగ్రహం.



**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** ఆరు నెలలైనా సబ్జెక్టు లేదంటూ వేదిక పైనుంచే ఆర్డీఓ పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన నల్గొండ జిల్లా చందంపేట లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో జరిగింది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి పై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న పొగిల్ల, చిత్రియాల, చందంపేట, కాసరాజుపల్లి, కంభాలపల్లి ప్రజలు భూ సమస్యల పరిష్కారం కోసం చందంపేట తహసీల్దార్ ఆఫీస్, దేవరకొండ ఆర్డీఓ ఆఫీస్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా కనీసం అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి తన పక్కనే ఉన్న ఆర్డీఓ ను ప్రజలను ఎందుకు తిప్పించుకుంటున్నారని అంటూనే భూ సమస్యలు ఎలా పరిష్కరించాలో మీకు తెలియదా అని అంటూనే దేవరకొండ కు ఆర్డీఓ గా వచ్చి ఆరు నెలలైంది... కనీస సబ్జెక్టు లేదంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండైనా ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు.

# మహిళను కాపాడిన పిట్లం పోలీసులకు రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ




**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ఆదివారం ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడగా పిట్లం పోలీస్ సిబ్బంది రవిచంద్ర గౌడ్,మారుతి చెరువులోకి దిగి మహిళను కాపాడారు.విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర వారికి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నగదు పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.అత్యుత్తమ సేవలు అందించిన వారికి ఎప్పటికీ గుర్తుంచుకుంటామని అన్నారు.

# వివిఆర్ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి..

## పుట్టినరోజు సందర్భంగా ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదానం.

## ప్రజలకు సేవలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రాములు..





**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఊజ్జిని హనిష్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా, తన స్నేహితుడు అయిన ప్రముఖ వ్యాపార వేత్త, వరికుప్పల వెంకట్రాములు తన సొంత ఖర్చులతో, మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్దులకు పండ్ల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్రాములు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, వృద్ధులకు వికలాంగులకు అన్నదానం చెయ్యడం ద్వారా ఆత్మ సంతృప్తి పొందుతారని, మన పుట్టినరోజు రోజున అయినా వారు కడుపారా భోజనం చేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించడం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమాలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు.. ఇలాంటి సేవా కార్యక్రమాలు వెంకట్రాములు గతంలో ఎన్నో చేశారని, ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమ చాలా గొప్పదని మండల ప్రజలు ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, రాజశేఖర్, శివ, రమేష్, మున్నా, శివ, రాహుల్, జానీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం లో నకిలీ చికిత్సలతో సీఎంఆర్ఎఫ్ నిధుల దుర్వినియం

### ఖమ్మంలో 10 ప్రైవేట్ ఆసుపత్రుల మూసివేతకు ఉత్తర్వులు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధులను దుర్వినియోగం చేసిన ఘోర అవినీతి స్కాం క్రమంగా వెలుగులోకి వస్తోంది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 ప్రైవేట్ ఆసుపత్రులు నకిలీ కేస్‌షీట్లు బిల్లుల ఆధారంగా వేలాది రోగులకు చికిత్స చేసినట్టు కోట్లకు పైగా నిధులు అక్రమంగా వసూలు చేశాయని సమాచారం.

ఖమ్మం లో మూసివేత ఉత్తర్వులు అందుకున్న పది ఆసుపత్రులు

1) శ్రీ వినాయక హాస్పిటల్

2) శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

3) శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్

7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘశ్రీ హాస్పిటల్ 9) డాక్టర్ జే. ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వుల మేరకు ఆసుపత్రుల మూసివేత చర్యలు తీసుకుంటున్నట్లు డిఎంహెచ్ఓ కళావతి భాయి తెలిపారు

# హిమాయత్‌సాగర్‌లో జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్

### హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్.



గండిపేట్(క్రైం మిర్రర్): జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సమావేశాన్ని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిమాయత్‌సాగర్ నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధిని అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా చూడాలన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి,రాందాస్‌ముదిరాజ్, మహేందర్‌గౌడ్, సాగర్‌గౌడ్, సురేష్‌గౌడ్, అంకం శ్రీనివాస్ నేత, ఆంజనేయులు, మలాకీ రత్నం, దయానంద్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

### అధికారులకు వినతిపత్రం అందజేత

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్స్‌లో విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ మేరకు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎర్తింగ్ సరిగ్గా లేనందున పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజానీకానికి చిన్న పాటి కరెంట్ షార్ట్‌లు కొట్టడం జరుగుతుందన్నారు.ఈ మధ్య కాలంలో వర్షం వల్ల ఈ సమస్య మరింత తీవ్రం అవుతుందన్నారు. దీంతో ప్రజలు భయంభయంగా ఉంటున్నారన్నారు. పెను ప్రమాదాలు సంభవించకముందే అధికారులు చోరవ తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరామన్నారు. దీనికి స్పందించిన అధికారులు సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భానుచందర్, కోడిచెర్ల దేవేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, బుద్దోలు బాబు, బిట్లుగా రాజు, సుమనళిని, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

### భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి

### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోరట్లగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. అప్పల నర్సింహపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 94, రాజారాంపేట గ్రామానికి సంబంధించి 54, కోరట్లగూడెం గ్రామానికి సంబంధించి 95 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీగూడ వాంబే కాలనీలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్



గండిపేట్(క్రైం మిర్రర్): జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ వాంబే కాలనీ చౌరస్తా వదద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాంబే కాలనీ చౌరస్తా నుంచి చేపట్టిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధిని అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా చూడాలన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, సరికొండ వెంకటేష్, కళ్లెం లక్ష్మారెడ్డి, అనిల్ ముదిరాజ్, బస శ్రీనివాస్ నేత, ఓం ప్రకాష్, దత్తు నేత తదితరులు పాల్గొన్నారు.......




# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

### సత్తా చాటిన కూకట్ పల్లి బ్రాంచ్ విద్యార్థులు

కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) : శ్రీ చైతన్య విద్యా సంస్థ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మరోసారి ప్రభంజనం సృష్టించింది. శ్రీ చైతన్య కూకట్ పల్లి బ్రాంచ్ లో 41 సం. సుదీర్ఘ అనుభవం కలిగి, ఎంతో మంది యువ శాస్త్ర వేత్తలను తయారు చేసి ఆసియా ఖండం లోనే నెంబర్ వన్ గా విరాజిల్లుతున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ చైతన్య. దేశ, రాష్ట్ర స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ తాజాగా విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి జోన్ ప్రతినిధులు మాట్లాడుతూ తల్లి దండ్రుల, ఆశలకు రూపం పోసి, వాటిని విజయం వైపు సాధింప చేయటానికి దోహద పడిన చిన్నారి విద్యార్థులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కూకట్ పల్లి జోన్ తరుపున అభినందనలుతెలిపారు. కూకట్ పల్లి బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో 48, 120, 143, 463, 594, 685 ర్యాంకులతో 1000 లోపు 6ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిందని అన్నారు. 5000లోపు 23 ఆలిండియా ర్యాంకులు సాధించి తమ సత్తా చాటుకున్నారని అన్నారు. ఇప్పటివరకు 300 పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్ లో అర్హత సాధించడం విశేషం అని అన్నారు. ఇంతటి అద్భుత విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, శ్రమించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, సహకరించిన యాజమాన్యానికి, ఇలాంటి విద్యార్థులను అందించిన మార్కెటింగ్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం అమలు: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ**

**త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు**

**9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం**

**యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి**

**మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం**





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు. రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మేగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై జాబితా వెరిఫికేషన్ చేపడుతున్నాం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కిస్మత్‌పూర్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంపై అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గెజిటెడ్ అధికారుల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్, వార్డు అధికారుల ద్వారా రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుల వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. గెజిటెడ్ ఆఫీసర్‌లకు, వార్డు ఆఫీసర్‌లకు కార్యాలయ ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించామన్నారు. నియమనిబంధనల ప్రకారం లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్ చేసి అర్హత ఉన్న వారిని గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఆర్‌వో కె.శివకుమార్, ఏఈఈ వి.రాజ్‌కుమార్, వివిధ సెక్షన్‌ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీరు కార్పొరేషన్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్‌లో సోమవారం కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పర్యవేక్షించారు కిస్మత్‌పూర్‌లోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేరిఫికేసణ్ చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఎం.యాదయ్య, బిల్ కలెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# మణికొండలో ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశం



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు అంశాలపై తీర్మాణాలు చేశారు. మణికొండలో నివాసం ఉంటున్న 40 సంవత్సరాల నుంచి వాసవి అమ్మవారి గుడి కట్టాలని తీర్మాణించారు. ఆర్యవైశ్యులందు కూడగట్టడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ మేరకు ఒక కొత్త నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యవర్గాన్ని త్వరలో పూర్తిగా అందరికి ప్రకటిస్తామన్నారు. మే 3వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మణికొండకు వచ్చేసి అమ్మవారి గుడి సాధన కోసానికి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడాని కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల సంఘటితాన్ని చూపించే విధంగా అత్యధికంగా మణికొండలో ఆర్యవైశ్యులను ఆహ్వానించి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మణికొండలో ఉన్న వివిధ ఆర్యవైశ్య సంఘాలను సంప్రదిస్తూ అమ్మవారి గుడి కట్టడం కోసం అందర్నీ ఏకతాటి మీదికి తెస్తూ ఈ గ్రూప్‌లో కలపడం కోసం మణికొండలో నివసిస్తూ ఏ సంఘాలలో కూడా మిళితం కానటువంటి ప్రతి ఆర్యవైశ్య కుటుంబాన్ని ప్రతి గడపకు వెళ్లి అమ్మవారి గుడి కోసం కడుతున్నటువంటి ఈ కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఆర్యవైశ్యున్ని ఈ ఉద్యమంలో పాలుపంచుకునే విధంగా ప్రజల్ని మమేకం చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం విశ్రాంత ఉపాధ్యాయులు ధర్మం మల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, కాచం నాగరాజు, సమత, బొడ్డు శ్రీధర్, వేణుమాధవ్, అడద్వకేట్ రత్నం తదితరులు పాల్గొన్నారు.







# రెచ్చిపోయిన దొంగలు

## ఇంట్లోకి చోరబడి బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లారు

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. కారులో వచ్చి కత్తులతో చంపుతామని బెదిరించి నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ సన్‌సిటీలోని పిఅండ్‌టి కాలనీలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసీపీ టి.శ్రీనివాస్ సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్‌సిటీ ప్రాంతంలో జాకీర్ ఆలీ తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం 9.30 ప్రాంతంలో తెలుపు రంగు షిఫ్ట్ వాహనంలో ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు జాకీర్ ఆలీ ఇంటి డోర్‌ను కొట్టడంతో వారు బయటకు వచ్చారు. ఈ సమయంలో కారులో వచ్చిన నలుగురు మాస్కులు ధరించి ఇంట్లోకి ప్రవేశించారు. కత్తులతో చంపుతామని బెదిరించారు. అనంతరం అల్మారా తెరవాలని, డబ్బులు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని బెదిరించారు. ప్రాణభయంతో జాకీర్ ఆలీ భార్య అల్మారాను తెరిచింది. దీంతో గుర్తు తెలియని దుండగులు దాచిన ఆరు తులాల బంగారం, 20 తులాల సిల్వర్, 20 వేల నగదు తీసుకోని నిమిషాల వ్యవధిలో పరారైయ్యారు. బాధితులు తేరుకోని ఇంటి బయటకు వచ్చి అరవడంతో చుట్టు పక్కల వారు గమనించి విషయాన్ని తెలుసుకున్నారు. దీంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు రంగంలోకి దిగి ఆధారాలను సేకరించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితులను పట్టుకుంటామని ఏసీపీ శ్రీనివాస్ లె లిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# ప్రజల సమస్యలు తెలుసుకోని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాము

### మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ కె.కెనగర్%-%2 గేటు వద్ద డ్రైనేజీ నిండుకోని స్థానికులు ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లమన్నారు. ఆయన స్పందించి సిబ్బందిని పంపించడంతో డ్రైనేజీ క్లీయర్ చేయించామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని అధికారుల వద్దకు తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, మదర్ తదితరులున్నారు.

# భూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం....





### ఆధార్ లా భూధార్...
### గ్రామ స్థాయి లో గ్రామ రికార్డులు నిర్వహణ..
### జిల్లా కలెక్టర్ ..తెజస్ నంద్ లాల్ పవార్

**కోదాడ ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్):** భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి పంక్షన్ హాల్, అనంతగిరి మండలం శాంతినగర్ ఎస్ డబ్ల్యు సి గోదాం నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ రాష్ట్ర జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం, చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలు రూపొదించటం, చట్టం అమలు పర్చటానికి క్షేత్ర స్థాయి అధికారులు ఏర్పాటు, భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూ భారతి పోర్టల్ సమస్య లను పరిష్కరించేందుకు అధికారుల అధికారాలు అనే నాలుగు మూల స్తంబాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో,అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం లో భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగీతం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సం. లు సాగు చేస్తున్నా వారు ధరఖాస్తు చేసుకున్న సాధాబైనామా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి కి,గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చు ఈ అవకాశం ధరణి లో లేదని తెలిపారు.గ్రామ రెవిన్యూ రికార్డులు నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.విస్తీర్ణం లో మార్పులు,మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటిప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించారని తెలిపారు. ఆధార్ వల్లే ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలి పారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.ఆర్ డి ఓ సూర్యనారాయణ సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి వివరించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ రైతు సంకెళ్లు విడిపించేలా భూ భారతి చట్టం ను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో వంగవీటి రామారావు ,సామినేని ప్రమీల రమేష్, కందుల కోటేశ్వరరావు, తహసీల్దార్లు వాజీద్ అలీ,హిమబిందు ఎంపిడిఓ రామచంద్రరావు,అనంతగిరి స్పెషల్ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# నార్సింగి-అల్కాపూర్ రోడ్డు మూసి వేయడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను కేంద్ర మంత్రికి వివరించిన గర్వా అసోసియేషన్ సభ్యులు



గండిపేట్(క్రైం మిర్రర్): కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను గర్వా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌లు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. నార్సింగి%-%అల్కాపూరి కాలనీ కనెక్టివిటీ దారి మూసి వేత విషయమై మంత్రికి వినతిపత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆర్మీ అధికారులు నార్సింగి రేడియల్ రోడ్డు నుంచి అల్కాపూర్ టౌన్‌షిప్‌కు వెళ్లే దారి పూర్తిగా మూసి వేసి రాకపోకలు లేకుండా చేస్తారని వివరించారు. చాలా కాలనీలకు కనెక్ట్ అయ్యే రోడ్డు మూసివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐదు కిలోమీటర్ల దూరం చుట్టీ రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. రోడ్డు మూసివేయడంతో దూరం పెరగడంతో పాటు సమయం వృథా అవుతుందన్నారు. ఈ రోడ్డును పునరుద్దరిస్తే అల్కాపూర్ టౌన్‌షిప్ కాలనీతో పాటు పలు కాలనీలకు సంబంధించిన వేలాధి మంది ప్రజలకు ఉపయుక్తంగా మారుతుందని మంత్రికి వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి అతిత్వరలో అధికారులతో చర్చించి రోడ్డు తెరిచే విధంగా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. గర్వా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌తో పాటు మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌లు ఉన్నారు.



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గండిపేట్(క్రైం మిర్రర్): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు మోతీ, శేరిలింగంపల్లి సిడిపివో కవిత , నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణిలు అన్నారు. శేరిలింగంపల్లి నార్సింగి సెక్టర్%-%1 సెంటర్‌లోని బీఆర్ అంబేద్కర్ భవన్‌లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు మోతీ, శేరిలింగంపల్లి సిడిపివో కవితలు హజరైయ్యారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 8 నుంచి 22వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. పోషణ పక్వాడా మొదట వెయ్యి రోజులపై దృష్టి పెడుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో అవగాహన పెంచడానికి, సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉద్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం చేయించామన్నారు. గర్భిణీలకు కూరగాయల, ఆకూకురల, పండ్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమలో ఆర్‌పి జాను, సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ సహకారంతో రాజేంద్రనగర్ నియోజకవర్గ మణికొండ మున్సిపాలిటీలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కస్తూరి నరేందర్‌తో పాటు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకోని రాజ్యాంగ పత్రులతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలని, అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, యాలాల నరేష్, మాజీ కౌన్సిలర్ కొంగండ లక్ష్మీనారాయణ, ముత్యాలు, పురుషోత్తం, తాజుద్దీన్, శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, యూత్ అధ్యక్షులు కస్తూరి సతీష్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ హాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుమార్, బాల్‌రెడ్డి, లక్ష్మీశ్రీ, నాయకులు ఏరోళ్ల రాజు, రవికాంత్, పాపం రమేష్, రవికాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరా, ప్రభావతి, సావిత్రి, పద్మావతి, లక్ష్మణ్, కస్తూరి పవన్, కస్తూరి భరద్వాజ్, నాగరాజు, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ వట్టినాలుపల్లిలో జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్.



గండిపేట్(క్రైం మిర్రర్): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి చౌరస్తా వద్ద జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వట్టినాగులపల్లి చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధిని అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా చూడాలన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల పార్టీ అధ్యక్షులు అశోక్‌యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్, మైలారం ప్రదీప్,కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## 8మంది మావోయిస్టుల మృతి



రాంచీ,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్కాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

## ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు

### సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.



## గోదావరి పుష్కరాలకు

# పోలవరం సిద్ధం

### ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

**రాజమహేంద్రవరం, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నాం అని వెల్లడించారు.

# అసలును పోలిన నకిలీ నోట్లు

### అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు- అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.

# తమిళనాట మారుతున్న సమీకరణాలు

### విజయ్ పార్టీ టీవికె ఎన్‌డిఎలో చేరుతుందన్న ప్రచారం



**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** తమిళనాట కాలుమోపేందుకు ఇప్పటికే అన్నా డిఎంకెతో జట్టుకట్టిన బిజెపి మరిన్ని అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఇటీవలేపార్టీ పెట్టిన నటుడు విజయ్‌ను కూడా బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార-ప్రతిపక్షాలు అధికారం కోసం వ్యూహాలు- ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఇక నటుడు విజయ్ కొత్త పార్టీ స్థాపించారు. టీవీకే (తమిళగ వెట్రి కళంగం) పార్టీ కూడా ఈసారి ఎన్నికల కదనరంగంలోకి దిగుతోంది. టీ-వీకే అధినేత విజయ్‌పై ఇటీవల అనేక కథనాలు వెలువడుతున్నాయి. సొంతంగా కాకుండా.. మరో పార్టీతో జత కట్టి ఎన్నికల్లోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. ఆ దిశగా చర్చలు కూడా సాగుతున్నట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. టీ-వీకే.. ఎన్డీఏ కూటమిలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల పొత్తులపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆ యాత్ర ముగిసిన తర్వాత.. ఏ పార్టీతో ముందుకు వెళ్తారన్నది తెలిసేది అప్పుడేనని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమిలో విజయ్ చేరతే.. దానికి విజయ్‌నే నాయకత్వం వహిస్తారని ఆ పార్టీ కార్యదర్శి ఆదవ్ అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటికే బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఒకవేళ విజయ్ కూడా కూటమిలో చేరితే.. ఆయనకు కీలక భూమిక పోషించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయనను ముందు పెట్టి.. అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తున్నట్లు- సమాచారం. మరీ.. ఏపీ కూటమి ఫార్ములా.. తమిళనాడులో కూడా వర్క్ అవుట్ అవుతుందో.. లేదో మరిన్ని రోజులు ఆగాల్సిందే. తమిళనాట అడుగు పెట్టాలంటే ఎపి తరహాలో పట్టున్న పార్టీలను కలుపుకుని పోవాలని బిజెపి యోచిస్తోంది. విజయ్ పార్టీతో జతకడితే డిఎంకెకు కూడా చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# వాహనాలకుకలర్ స్టిక్కర్లు తప్పనిసరి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ నగరంలో రవాణ శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మోటర్ వెహికిల్ చట్టంలోన నిబంధనల ప్రకారం ఇంధన రకాన్ని సూచించే కలర్ కోడెడ్ స్టిక్కర్లు వాహనాలకు తప్పనిసరగా అంటించాలని లేని పక్షంలో భారీ జరిమానా ఉంటుందని వెల్లడించింది. ఈ నిబంధన పాటించని వాహనదారులపై రూ.5వేలు జరిమానా విధిస్తారని తెలిపింది. 2012-13లో ప్రవేశపెట్టబడిన హై సెక్యూరిటీ- రిజిస్ట్రేషన్ ప్లేట్‌లో భాగంగా ఈ స్టిక్క్లరులు అతికించాలి. ఈ స్టికర్ లేని వాహదారులకు జరిమాన విధించడమే కాక పొల్యూషన్ సర్టిఫికెట్ కూడా పొందలేరు. నిబంధనల ప్రకారం డీజిల్ వాహనాలకు నారింజ రంగు, పెట్రోల్ సిఎన్‌జిలకు నీలం రంగు, మిగిలిన వాహనాలకు బూడిద రంగు స్టిక్కర్లు అంటించాలి.

# శంకర్ విలాస్ బ్రిడ్జి ఆధునీకరణ

### స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం

### చెక్కులు అందచేసిన కేంద్రమంత్రి పెమ్మసాని

గుంటూరుఏప్రిల్21(ఆర్ఎన్ఎ): గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడంతో శంకర్ విలాస్ బ్రిడ్జిని ఆధునీకరణ చేయబోతున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 1958లో కట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి శిథిలావస్థకు వచ్చిందని అన్నారు. నందివెలుగు బ్రిడ్జి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం 2014లో మంజూరు చేసిందని గుర్తుచేశారు. సోమవారం శంకర్ విలాస్ పై వంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కేవలం 6 నెలల వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జి అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. బ్రిడ్జిపై కొంతమంది అపోహలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎవరూ అలాంటి అపోహలు నమ్మకుండా వాస్తవాలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన యజమానులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. ముందుగా ఆర్యూబీ కట్టాలంటే మళ్ళీ మొదటి నుంచి చేయాలని.. అప్పుడు ఆర్వోబి ఆగిపోతుందన్నారు. భవిష్యత్తులో ఆర్వోబీ కావాలంటే అప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా నిర్మించుకోవచ్చని సూచించారు. బ్రిడ్జి పొడవు పెంచితే వ్యాపారాలు దెబ్బతింటాయని అన్నారు. కూటమి నాయకులు సొంత లాభం కోసం పని చేయడం లేదని.. ప్రజల అభివృద్ధి తమకు లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శంకర్ విలాస్ పై వంతెన డిమాండ్ చాలా ఏళ్ల నుంచి ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఎట్టకేలకు పై వంతెన నిర్మాణం సాకారం కానుందని అన్నారు. ఈ సమయంలో కొందరు అడ్డంకులు సృష్టించడం సరికాదని చెప్పారు. వ్యాపారులను రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి విషయంలో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. రెండేళ్ల లోపు పై వంతెన నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే వంతెనను అడ్డుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారు కూడా వంతెన నిర్మాణం కోసం సహకరించాలని కోరారు.

# అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత

### రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు

**ఏలూరు, (క్రైమ్ మిర్రర్):** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ-కై-న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో భారత్ ద్వైపాక్షిక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు రైతులు..

## చిన్న పిల్లల అక్రమ రవాణాపై

# సుప్రీం ఆగ్రహం

### ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి

### ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది.నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు.

# భాజపా ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల పట్టణంలోని సర్వీస్ రోడ్లను స్థానిక బిజెపి నాయకులు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా సర్వీస్ రోడ్డు పనులు సుమారుగా ఒక సంవత్సరం కావస్తున్న ఇంతవరకు పనులు పూర్తికాలేదని అన్నారు. అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల వలన ప్రజలు, చిరు వ్యాపారులు, షాపుల యజమానులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అసౌకర్యానికి గురవుతున్నందున, అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ భాజపా మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం చౌటుప్పల బస్టాండ్ లో గల మహిళల, పురుషుల మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేక మరుగుదొడ్లకు తాళం వేసి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులను మందలించాలని నల్గొండ డిపో మేనేజర్ కి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చౌటుప్పల్ పట్టణంలో రోడ్డు పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు చలానాలు వేయవద్దని కోరుతూ స్థానిక ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల పురప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ విషయంలో మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కైరంకొండ అశోక్ నేత, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు యాదయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, తడక సురేఖ, కడారి ఐలయ్య యాదవ్, రాజపేట అశోక్, బడుగు కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఊదరి రంగయ్య, ఉష్కాగుల నాగరాజు, గట్టు మొగులయ్య, ఎల్లంకి పాండుగౌడ్, తోకల సాయికుమార్, కొండూరు దుర్గయ్య, పబ్బతి శేఖర్, బుడ్డా సురేష్, గుండెబోయిన వేణు, ఇటికాల దామోదర్ రెడ్డి, జి వెంకట్ రెడ్డి, వి గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా పోలోజు శ్రీనివాస్ చారి



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** లయన్స్ ఇంటర్నేషనల్ 320ఈ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా చౌటుప్పల్ విద్యానగర్ కు చెందిన పోలోజు శ్రీనివాస్ చారి ఎన్నికయ్యారు. నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల, పోలోజు శ్రీనివాస్ చారి లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు ప్రకటించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవలో 2015 లో పోలోజు శ్రీనివాస్ చారి సభ్యుడిగా చేరారు. ఇప్పటివరకు లైన్స్ క్లబ్ కోశాధికారిగా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పదవులు నిర్వహించారు. లయన్స్ డిసి మెంబర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సాంస్కృతిక కార్యదర్శిగా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్ గా, శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో "దేవి కేబుల్" నిర్వహిస్తూ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా తనను ఎన్నిక చేసినందుకు డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు, లయన్స్ సభ్యులందరికీ పోలోజు శ్రీనివాసాచారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ... సమాజానికి తన వంతు సేవ చేయాలని సంకల్పంతో లైన్స్ క్లబ్ లో 2015లో సభ్యుడిగా చేరినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# వివిఆర్ ఫౌండేషన్ సేవలు వెళ్లకట్టలేనివి..

## పుట్టినరోజు సందర్భంగా ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదానం.

## ప్రజలకు సేవలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రాములు..



**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఊజ్జిని హనిష్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా, తన స్నేహితుడు అయిన ప్రముఖ వ్యాపార వేత్త, వరికుప్పల వెంకట్రాములు తన సొంత ఖర్చులతో, మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్దులకు పండ్ల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్రాములు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, వృద్ధులకు వికలాంగులకు అన్నదానం చెయ్యడం ద్వారా ఆత్మ సంతృప్తి పొందుతారని, మన పుట్టినరోజు రోజున అయినా వారు కడుపారా భోజనం చేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించడం తనకు సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమాలలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని అన్నారు.. ఇలాంటి సేవా కార్యక్రమాలు వెంకట్రాములు గతంలో ఎన్నో చేశారని, ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమ చాలా గొప్పదని మండల ప్రజలు ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, రాజశేఖర్, శివ, రమేష్, మున్నా, శివ, రాహుల్, జానీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# అత్తగారింటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** అత్తగారింటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామం లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన కానుగు శ్రీకాంత్ (27), వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్, శ్రీకాంత్ ఈనెల 20న చౌటుప్పల్ పట్టణంలోని తన అత్తగారింటికి తన భార్య విజయలక్ష్మిని ఆమె తల్లి ఇంట్లో దిగబెట్టి, శ్రీకాంత్ తిరిగి తాను కుంట్లగూడెం వెళ్తున్నానని చెప్పి వెళ్లాడని విజయలక్ష్మి తన మరిది అయినా కానుగు సాయి కి తెలిపింది. కానీ శ్రీకాంత్ కుంట్లగూడెం చేరుకోలేదు. కాల్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుప్రక్కల, తెలిసిన బంధువుల ఇళ్లల్లో వెతికిన ఫలితం లేకుండా పోయింది. శ్రీకాంత్ ని గుర్తుపట్టడానికి ఎత్తు 5.9, నలుపు రంగు, లేత నీలం రంగు చొక్కా, తెల్ల ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. కానుగు శ్రీకాంత్ సోదరుడు కానుగు సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు. ఈ ఫోటోలోని వ్యక్తి కనపడితే సమాచారం ఇవ్వాలని చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇతను ఎవరికైనా కనబడితే పోలీసులకు తెలపాలని సూచించారు. వివరాలు తెలిసినవారు 8712662744, 8712662481 సెల్ నెంబర్ల కు సమాచారం ఇవ్వవలసిందిగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టం

## జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ -



కోదాడ: ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్): రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ అన్నారు.సోమవారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో గల గోధాంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం -2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని,ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని,భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని,ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన పరిశీలించుకోవచ్చు అని వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో అదేవిధంగా స్థానిక తహసీల్దార్ హిమబిందు,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య, గుర్రం వెంకటరెడ్డి,బానోతు బాబు నాయక్ ,దేగ కొండయ్య, బుర్ర నర్సిరెడ్డి గురుకుల స్వరూప వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# సీలింగ్ అసైన్ పట్టా భూమికి కొత్త పాసుబుక్ మంజూరు చేయాలని.

**కోదాడ : ఏప్రిల్ 21(క్రైమ్ మిర్రర్ ):** ప్రభుత్వ సీలింగ్ అసైన్డ్ పట్టా భూమికి కొత్త పాసుబుక్కుని మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు చాగంటి ఉపేంద్రమ్మ వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో భూభారతి అవగాహన సదస్సు హాజరైన కలెక్టర్ ను కలిసిన చాగంటి ఉపేంద్రమ్మ కలిసి 30 సంవత్సరాలుగా సీలింగ్ భూమిపై సేద్యం చేసుకుంటూ ఉన్నామని పట్టా ఉన్నప్పటికీ కొత్త పాస్బుక్ రాకపోవడం వల్ల ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని నన్ను ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్ చొరవ చూపి భూభారతి లో కొత్త పాసుబుక్కుని మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని వినతి పత్ర%శీ% ద్వారా కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఉపేంద్రమ్మ అందజేసిన వినతి పత్రంపై సత్కారమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారనీ తెలిపారు.



# సీలింగ్ అసైన్ పట్టా భూమికి కొత్త పాసుబుక్ మంజూరు చేయాలని. ..

**కోదాడ : ఏప్రిల్ 21(క్రైమ్ మిర్రర్ ):** ప్రభుత్వ సీలింగ్ అసైన్డ్ పట్టా భూమికి కొత్త పాసుబుక్కుని మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు చాగంటి ఉపేంద్రమ్మ వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో భూభారతి అవగాహన సదస్సు హాజరైన కలెక్టర్ ను కలిసిన చాగంటి ఉపేంద్రమ్మ కలిసి 30 సంవత్సరాలుగా సీలింగ్ భూమిపై సేద్యం చేసుకుంటూ ఉన్నామని పట్టా ఉన్నప్పటికీ కొత్త పాస్బుక్ రాకపోవడం వల్ల ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని నన్ను ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్ చొరవ చూపి భూభారతి లో కొత్త పాసుబుక్కుని మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని వినతి పత్ర%శీ% ద్వారా కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఉపేంద్రమ్మ అందజేసిన వినతి పత్రంపై సత్కారమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారనీ తెలిపారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.